# ఉపాధ్యాయుల వృత్తి నైపుణ్యాలు – మెరుగైన మార్గాలు

## (Teacher Professional Skills - Better Ways )

**రచయిత**

మల్లాడి శ్రీనగేష్
మేనేజర్ –ఎడ్యుకేషన్-సౌత్ ఇండియా,
సేవ్ ద చిల్డ్రన్, హైదరాబాద్.

**ఎడిటింగ్**

డా. ఎస్. సురేష్ బాబు, కన్సల్టెంట్, స్కూల్ లీడర్షిప్ అకాడమీ,
ఎస్.సి.ఇ.ఆర్.టి., తెలంగాణ, హైదరాబాద్.

స్కూల్ లీడర్షిప్ అకాడమీ
ఎస్.సి.ఇ.ఆర్.టి., తెలంగాణ,
హైదరాబాద్.

నేషనల్ సెంటర్ ఫర్ స్కూల్ లీడర్షిప్,
ఎస్.ఐ.ఇ.పి.ఎ. (NCSL-NIEPA),
న్యూఢిల్లీ.

## 1. పరిచయం (Introduction)

ప్రధానోపాధ్యాయుల, ఉపాధ్యాయుల ప్రొఫెషనల్ డెవలప్మెంట్ అనగా ఉపాధ్యాయులు తమ వృత్తి నిర్వహణలో వారికున్న జ్ఞానాన్నిమరియు వారి బోధనా నైపుణ్యాలను ఎప్పటికప్పుడు మెరుగు పరచుకోవడం అనేది ప్రధానమైనది. ఉపాధ్యాయుల వృత్తి నైపుణ్య ప్రతిభలు విద్యార్థులకు మెరుగైన బోధనను అందించడానికి, వారు లేవనెత్తే ప్రశ్నలకు, సబ్జెక్టు పరమైన సందేహాలను చాలా సులభంగా నివృత్తి చేయడానికి టీచర్ ప్రొఫెషనల్ డెవలప్మెంట్ అనే అంశం ఒక ప్రధాన భూమిక వహిస్తుంది. ఉపాధ్యాయుడు ఎల్లపుడు నిరంతర విద్యార్థిగా కొంగ్రొత్త విషయాలను నేర్చుకోవడం, అధ్యయనం చేయడం, అవగాహన చేసుకోవడం తద్వారా విద్యార్థి మేధో సంపత్తికి తోడ్పడ పదునైన విజ్ఞానాన్ని జోడించడం ఈ అంశం యొక్క ప్రధానాంశం. **"I cannot teach anybody anything; I can only make them think. …** అందుకే ఒక అంశం ఉపాధ్యాయుల గురించి ఎపుడూ చాలా మంది ప్రస్తావిస్తారు" నేను బోధించను –నా విద్యార్థులను ఆలోచింపచేస్తాను" అని ఉపాధ్యాయులు తమ బోధనా ప్రక్రియలతో నిరూపించేలా ప్రయత్నించాలి."

## 2. ఈ చాప్టర్ చదవడం వల్ల ముఖ్య ఉద్దేశ్యాలు మరియు సమకూరే లాభాలు

**(Learning Objectives)**

- అధ్యయనం వలన ప్రధానోపాధ్యాయుల మరియు ఉపాధ్యాయుల వృత్తి నైపుణ్య ప్రతిభల వల్ల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు తమ కెరీర్లో అనగా వృత్తి బాధ్యతల్లో మరింత మెరుగుదలతో పాటు అత్యున్నత స్థాయిలను సాధించడానికి మరియు తగిన స్థాయి పదోన్నతులు పొందడానికి ప్రొఫెషనల్ అభివృద్ధి సూచిక వ్యక్తిగతంగా ఎలా ఉపయోగపడుతుందనే విషయం పట్ల అవగాహన కలుగుతుంది.
- సబ్జెక్టు పట్ల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులకు పట్టు సాధించడం వలన మరియు పాఠ్యాంశాలను విద్యార్థులకు సులభంగా బోధించడానికి ప్రొఫెషనల్ డెవలప్మెంట్ ఎలా ఉపయోగపడుతుందనే విషయం పట్ల అవగాహన కలుగుతుంది.
- పాఠశాలలో ప్రధానోపాధ్యాయుల తోటి ఉపాధ్యాయులతో కలసి చర్చించడం,నేర్చుకోవడం వల్ల తరగతి నిర్వహణలో ఉపాధ్యాయులు క్రొత్త వ్యూహాల రచనల పట్ల పూర్తి అవగాహన కలుగుతుంది.

- ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు తన ప్రొఫెషనల్ డెవలప్మెంట్ –వృత్తి నైపుణ్యాలను పెంచుకోవడం వలన తన తరగతి మరియు తాను సబ్జెక్టు బోధించు విద్యార్థులు తరగతి మరియు సబ్జెక్టు వారీ సాధించాల్సిన అభ్యసనా సామర్ధ్యాలను సులభంగా సాధించగలరనే విషయాలను అవగతం చేసుకోవడానికి ఈ చాప్టర్ ఉపయోగపడుతుంది.

## 3. పూర్వరంగం (Background)

ఉపాధ్యాయ వృత్తి ఒక ఉన్నతైన వృత్తియని అందరికీ తెలుసు, ఎందుకనగా ఉపాధ్యాయులే సమాజ నిర్మాణానికి పునాదులు వేస్తారు. నవ సమాజ నిర్మాణానికి కావలసిన ప్రతిభా పాటవాలు కలిగిన భావి తరాలను నిర్మించే విద్యార్థులను ఒక ఉపాధ్యాయుడే తయారు చేయగలరు. అందుకు ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు తమకు తాము తమ వృత్తి నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి ఒక ప్రణాళిక ప్రకారం తమ బాధ్యతలను తాము నిర్వహిస్తూనే ప్రొఫెషనల్ గా ఎదగడానికి నిర్విరామ కృషి చేయాలి. తద్వారా తాను ఎదుగుతూ తమ విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడానికి వారు సాధించే విజయాలతో పొంగిపోవడం ఉత్తమ ఉపాధ్యాయుని లక్షణమని చెబుతారు.

**3.1** ఎన్.సి.ఎస్.ఎల్ (NCSL) రూపొందించిన పాఠశాల నాయకత్వ ఫ్రేంవర్కు ప్రతిలో వివరించినట్లు డెవలపింగ్ సెల్ఫ్ (developing self) అనగా వ్యక్తిగతంగా వృత్తిలో ఎలా ఎదగాలి అనే అంశంలో కొన్నిప్రధాన విషయాలనుచాలా కూలంకషంగా ప్రస్తావించారు. ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు వ్యక్తిగత వృత్తిపరమైన రంగంలో అభివృద్ధి,దానికి కావలసిన బలాలు, విలువలు, అవలంభించాల్సిన పైఖరి, ఏయే విషయాలలో అభివృద్ధిని పెంపొందించుకోవాలి మరియు అందుకు కావలసిన ప్రతిస్పందించాల్సిన విషయాలు, వీటిని సమకూర్చడంలో నాయకుని పాత్ర, తోటి ఉపాధ్యాయులకు తాను ఎదగడానికి తగు అవకాశాలను కల్పించడం అనేది ప్రధాన అంశం. స్వతహాగా తనకు తాను అభివృద్ధి సాధించడానికి మరియు ఇతరులను అభివృద్ధి బాటలో నడిపించడానికి నాయకుడు ఎలా కృషి చేయాలనేది కూడా వ్యక్తి వృత్తి పరంగా మెళుకువలు నేర్చుకొని ముందుకు సాగడానికి ఉపయోగపడుతుంది. అనగా డెవలపింగ్ సెల్ఫ్ విషయంలో ముఖ్యంగా ప్రతి ఉపాధ్యాయుడు లేదా వ్యక్తి తనకు తాను అర్థం చేసుకోవడం మరియు ఇతరులతో గల సంబంధాలను పూర్తిగా అర్థం చేసుకోవడం మరియు తనకు తోటివారికి, పాఠశాలకు గల సంబంధాలను అవగాహన చేసుకోవడం ప్రధానాంశంగా గ్రహించి ముందుకు సాగడమనే విషయన్ని వివరించడమే ప్రధానాంశంగా డెవలపింగ్ సెల్ఫ్ అనే చాప్టరును ప్రత్యేకంగా పొందుపరిచారు.

ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు వ్యక్తిగతంగా తనకు తాను అర్థం చేసుకోవడానికి మరియు వృత్తి పరంగా అభివృద్ధి చెందానికి ఈ విషయాలపై తప్పక శ్రద్ధ వహించాల్సి ఉంటుంది. ఈ విషయాలను NCSL-NIEPA వారు రూపొందించిన స్కూల్ లీడర్షిప్ ఫ్రేంవర్క్ లో మొదటి అధ్యాయంగా ఈ క్రింది విషయాలను పరిగణనలోనికి తీసుకోవాలి.

## యూనిట్-1: తన గురించి తనకు పూర్తి అవగాహన అలవరచుకోవడం

## (Understanding Self)

- పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు తానెంత ప్రొఫెషనల్ గా అంటే వృత్తి నైపుణ్యంతో వ్యవహరిస్తున్నారు అనేది ప్రధానాంశం. ఉపాధ్యాయుడు తన వృత్తిలో విద్యార్థుల నేపధ్యాలను గ్రహించి ఆయా విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాలను పెంపొందించడానికి సరిపడు బోధనా పద్ధతులను సమీకరించుకోవడం తప్పనిసరి.
- ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు తాను చేపట్టిన ఉద్యోగం-ఉద్యోగ బాధ్యతలపై సమగ్ర అవగాహన మరియు ఉద్యోగ/వృత్తి జీవితంలో తన బాధ్యతలు–వాటి నిర్వహణ విధానాల పట్ల పూర్తి అవహగాహన కలిగి వుండడం.
- ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు తన స్వీయ గుర్తింపు మరియు స్వీయ గౌరవం పట్ల శ్రద్ధ కలిగి ఉండడం. దానికి కావలసిన అభిమతాన్ని, అనుకూలతలను స్వయంగా ఏర్పరచుకోవడం ఈ అంశం యొక్క ప్రధానాంశం.

## యూనిట్-2:

ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు తాను ఉద్యోగ బాధ్యతలను నిర్వహించే ప్రాంతంలో అందరితో మంచి సత్సంబంధాలను ఏర్పరచుకోవాలి. తద్వారా తన ఉనికి ఇతరులకు ప్రోత్సాహకరంగా ఉండాలి. ఏవిధంగా అనగా:

- ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు తాను పనిచేసే స్థానిక పరిసరాల యొక్క సాంఘిక పరిస్థితులను పూర్తిగా అవగతం చేసుకోవడం. తద్వారా తన పాఠశాల ఉనికి స్థానికతకు అద్దం పట్టేలా ఉండాలి. అక్కడ చదువుకొనే విద్యార్థుల నేపధ్యాలను అర్థం చేసుకొని పిల్లల చదువు పట్ల నిబద్ధతతో పని చేయడానికి సిద్ధంగా ఉండాలి.
- తన విధి నిర్వహణలో తాను ఎదుర్కోబోయే వివాదాలను, కష్ట నష్టాలను మరియు పాఠశాలకు తన పట్ల గల గురి మరియు బాధ్యతల గురించి పూర్తి అవగాహన కలిగి ఉండడం.
- మరియు వివిధ పరిస్థితుల్లో తాను వాటిని ఎదుర్కోవడానికి ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు నిర్వహించాల్సిన పాత్రల గురించి పూర్తి అవగాహన కలిగి ఉండడం.
- ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు పాఠశాల నిర్వహించడంలో తన బాధ్యత-నిబద్ధత, తాను కూడగట్టాల్సిన పలుకుబడి మరియు పాఠశాల పట్ల తనకు కావలసిన అంకితభావం పట్ల పూర్తి అవగాహన కల్గి ఉండడమనేది ప్రధానాంశం.

## యూనిట్-3: ఉపాధ్యాయులు–ప్రధానోపాధ్యాయుల తన పట్ల మరియు పాఠశాల పట్ల తన భావన

- ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు తన వ్యక్తిగత జీవిత లక్ష్యం, వ్యక్తిగత అభివృద్ధి మరియుతాను బాధ్యతలు నిర్వహిస్తున్న పాఠశాల/ సంస్థ యొక్క అభివృద్ధి వంటి అంశాలను సమపాళ్ళలో జోడించి పని చేయడం. అనగా వ్యక్తిగత లక్ష్యం మరియు పాఠశాల అభివృద్ధి లక్ష్యాలను అనుసంధానం చేసి పని చేయడం ప్రధానాంశంగా గుర్తించి కృషి చేయడం.
- ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు పాఠశాల నిర్వహణలో బహుళ పాత్రలను కనబరచి పని చేయాల్సి ఉంటుంది. అనగా పాఠశాల నాణ్యమైన మరియు సమ్మిళిత విద్యా లక్ష్యంలో ఉపాధ్యాయుడు తన బాధ్యతలను నిబద్ధతతో నిర్వహించాల్సి ఉంటుంది. ఈ పాత్రలు ఒకదానికొకటి పరస్పరం అనుసంధానం చేసుకుంటూ పని చేయాలి.
- తన వృత్తిపరమైన లక్ష్యాలు మరియు వాటి నిర్వహణలో/ అమలులో ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు చక్కని అనుసంధానం ఉండాలి. అప్పుడే వృత్తి ధర్మానికి, వాటి లక్ష్యాలకు అనుసరించే వ్యూహాలకు చక్కని పొంతన ఉండాలి వాటి అమలులో ఒక చక్కటి అనుసంధానం ఉండాలి.

## యూనిట్-4

- పాఠశాల ప్రాంత ప్రజలతో, తల్లిదండ్రులతో ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు కలసి పని చేయాలి. అందుకు తనకు తాను ఆ ప్రజలతో పోల్చుకోవాలి. అనగా అక్కడ వున్న సంస్కృతి, అలవాట్లు, భాష, ఆచారాలు వారి సాంఘిక–ఆర్థిక నేపథ్యాలను అవగాహనతో తన అనుభవాలను పోల్చుకుంటూ ఆ ప్రాంతంలో ప్రజలతో పని చేయాలి.
- పాఠశాల అనేది సామాజికతను నేర్పించే ఒక సంస్థగా రూపొందాలి. అనగా విద్యార్థులకు పాఠ్యపుస్తక విషయాలే కాకుండా స్థానికతను విద్యార్థులకు నేర్పించే నేపథ్యంతో పాఠశాల–విద్యార్థి కలసి ఎదగాలని నిర్వచించారు. దీని ద్వారానే పాఠశాల స్థానిక సంస్కృతీ సారస్వత కేంద్రంగా ఆవిర్భవిస్తుంది.
- పాఠశాల యాజమాన్యం తప్పక ఒక ఉమ్మడి కుటుంబంలా ఆవిర్భవించాలి. పాఠశాల ప్రాంత సాంఘిక పరిస్థితులు, విలువల మరియు నీతి నియమాల నేపథ్యంతో పాఠశాల నిర్వహణ సాగాలని.అనగా వీటిని పాఠశాల నుండి వేరుగా చేసి చూడకూడదు. పాఠశాల మరియు ప్రాంతీయతకు ఒక పరస్పర సంబంధము ఉందని గ్రహించి అందరితో కలసికట్టుగా పరిగణించి కృషి చేయాలి.

ఈ విషయాలను పూర్తిగా అవగాహన చేసుకొని ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు తమ తమ వృత్తి నైపుణ్యాలను అవసరాలను బట్టి, విద్యార్థుల నేపధ్యాలను బట్టి కొత్త నైపుణ్యాలను అలవరచుకుంటూ విద్యార్థుల ప్రతిభా పాటవాలను పెంపొందించి విద్యార్థుల అభ్యసనా సామర్ధ్యాలను పెంపొందించడమే కాకుండా ఒక ఉత్తమ పౌరుడిగా ప్రతి విద్యార్థిని చక్కగా తీర్చిదిద్దాలి. అనగా విద్యార్థులను చక్కని భావి భారత పౌరులుగా తీర్చిదిద్దడానికి ఉపాధ్యాయుని పాత్ర చాలా కీలకం. తను గ్రామ, విద్యార్థి నేపధ్యాలను అధ్యయనం మరియు అవగతం చేసుకొని ఉపాధ్యాయులు తన బోధనా వ్యూహాలను రచించుకోవాలి.ఇది ఒకరితోనే సరిపోదు. పాఠశాల ఉపాధ్యాయ బృందాల సమన్వయం, సమిష్టి కృషి, వృత్తి నైపుణ్య పటిమ మరియు గ్రామ ప్రజలతో పాఠశాలకు గల సత్సంబంధం వంటి విషయాలు పాఠశాల ప్రగతికి మెట్లుగా పరిగణించాలి. ఇందులో ఏది లోపించినా ఉపాధ్యాయులు తమ వ్యక్తిగత లక్ష్యాన్ని మరియు పాఠశాల లక్ష్యాన్ని జోడించి కృషి చేయడమనేది టీచర్ ప్రొఫెషనల్ డెవలప్మెంట్ లో ప్రధాన భూమిక. చక్కని ఆలోచనల కన్నా పటిష్టమైన ఆచరణ చాలా ముఖ్యం.

అందుకు ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు తమ వృత్తి నిర్వహణలో ప్రత్యేక శ్రద్ధ కలిగి వుండాలి. ప్రభుత్వం కల్పించే ఇన్-సర్వీస్ శిక్షణ, వృత్తి నైపుణ్య శిక్షణలు ఒక ఎత్తు అయితే ప్రతి ఉపాధ్యాయులు తమ వృత్తిలో ఒక లక్ష్యం, దాన్ని సాధించడానికి తాను ఎంచుకున్న మార్గం మరియు తమ వ్యక్తిగత ప్రణాళికలు చాలా ముఖ్యం. ఇందుకు పాఠశాల నాయకుడిగా ప్రధానోపాధ్యాయునిపై ఆధారపడి వుంది.

1. వృత్తి పరమైన సన్నద్ధతకు ప్రధాన రంగాల వారీగా కొన్ని ప్రమాణాలను **(Standards)** కూడా ప్రభుత్వం ప్రధానంగా నిర్దేశించిన విషయం ఉపాధ్యాయులందరికి తెలుసు. వాటిని ఇప్పటికే వృత్తి నిర్వహణ లోతు తప్పక పాటించడం తప్పనిసరి కూడా .

**A. వృత్తిపర సన్నద్ధత**

1. **ఉపాధ్యాయుల వృత్తిపరమైన బోధనాభ్యాస ప్రక్రియల్లో నిమగ్నత ప్రమాణాలు**:

వృత్తి పరమైన నైపుణ్యాలను ఎప్పటికప్పుడు పెంపొందించుకోవడం (స్కూల్ కాంప్లెక్స్, సమావేశాలు, అభ్యసన సమాజాలు (learning communities) గ్రంథాలయాలు, ప్రచురణలు, పరిశోధనలు మరియు క్షేత్ర దర్శనాలు మరియు క్రొత్త విషయాలు నేర్చుకోవడానికి తపించడం. తోటి ఉపాధ్యాయులతో స్నేహ సంబంధాలు కలిగి ఉండడం మరియు సబ్జెక్టు పరమైన చర్చలు తరచూ నిర్వహించుకోవడం తప్పనిసరి.

దీని వల్ల బోధనలో వినూత్న ప్రక్రియలను సృష్టించడం మరియు ఒకరికొకరు అనుభవాలను పంచుకోవడం, ఉపాధ్యాయులు వారు బోధించు భాషలో పట్టు సాధించడం సాధించడం, బోధించే భావనల్లో పూర్తి స్థాయి అవగాహన కలిగివుండడం మరియు పరిష్టమైన పాఠ్యప్రణాళిక తయారు చేసుకోవడం, పాఠ్యంశాలు బోధించడానికి టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ ఒక జట్టుగా ముందుగా సమకూర్చుకోవడం, విద్యార్థి నేపధ్యాలకనుగుణంగా పాఠ్య ప్రణాళికల రచన చేసుకోవడం వాటి అమలుకు వ్యూహాలను రచించుకోవడం చాలా సులభంగా జరుగుతుంది.

2. **తోటి ఉపాధ్యాయులతో, తలిదండ్రులతో, సమాజంతో సత్సంబంధాలు కలిగి ఉండడం:**

ఉపాధ్యాయ వృత్తి విలువలను తప్పక పాటించడం మరియు బాధ్యతాయుతంగా వ్యవహరించడం అనేది ప్రధానాంశం. ఉపాధ్యాయులకు వృత్తి సంబంధ శాసన, పరిపాలన వ్యవస్థాగత మరియు వాటికి సంబంధించిన కీలక సూత్రాలపై పూర్తి అవగాహన కలిగి వుండడం, విద్యార్థులతో స్నేహపూరితంగా మెలగడం, బాలల రక్షణకు ప్రాధాన్యమివ్వడం ఒక ప్రధానాంశంగా గుర్తించాలి. వృత్తిపరమైన సంస్థలు, వ్యవస్థలతో నెట్వర్క్ కలిగి ఉండడం అనగా సబ్జెక్టు ఫోరంలు, స్వచ్ఛంద సంస్థలు, నిపుణుల సంఘాలు మరియు వృత్తి నైపుణ్యాలు పెంపుకు ఉపకరించే వ్యక్తులతో, సంస్థలతో సత్సంబంధాలు కలిగి వుండడం. తద్వారా ఉపాధ్యాయుడు తనకు మరియు తన బోధనా పటిమను పెంచుకోవడానికి తగిన సామర్థ్యాలను, సహకారాన్ని సంపాదించడం తప్పనిసరి. దీనికి ఉపాధ్యాయుడు తన వంతు ప్రయత్నాన్ని నిరంతర ప్రక్రియగా గుర్తించి తగిన కృషి చేపట్టాలి.

**B.తరగతి బోధన –బోధనాభ్యాసన ప్రక్రియలు-ప్రధానాంశాలు**

1. **విద్యార్థులు గురించి మరియు వారు నేర్చుకొనే విధానం గురించి అవగాహన-ప్రమాణాలు:**
   విభిన్న విద్యార్థుల నేపథ్యాల గురించి పూర్తి అవగాహన కలిగి ఉండడం అనేది ప్రధాన అంశం. ప్రతి విద్యార్థి ఎలా బోధిస్తే నేర్చుకుంటాడు అనే సూక్ష్మ అంశాన్ని ఉపాధ్యాయులు గ్రహించాలి మరియు వాటి మెళకువల పట్ల అవగాహన కలిగి ఉండడం తప్పనిసరి. విద్యార్థుల స్థాయిని బట్టి బోధనా వ్యూహాలను రచించుకోవడం వాటిని అనుసరించడం, ప్రత్యేక అవసరాలు కలిగిన అనగా దివ్యాంగ పిల్లలకు ప్రత్యేక శ్రద్ధ –వ్యూహాలు కలిగి వుండడం ఒక ప్రధాన విషయమని గ్రహించాలి. ఈ అవగాహనతో పాటు తగిన సంసిద్ధత కలిగి ఉండాలి. తదనుగుణమైన బోధనా వ్యూహాలను రచించుకోవడం, బోధనా సామాగ్రిని సమకూర్చుకోవడం, విద్యార్థుల అవగాహనా స్థాయిని బట్టి తరగతి నిర్వహణా వ్యూహాలను నిర్మించుకోవడం తప్పనిసరిగా గుర్తించాలి.

2. **విషయ పరిజ్ఞానం కలిగి ఉండడం–బోధనా వ్యూహాలపై అవగాహన-ప్రమాణాలు**:

ఉపాధ్యాయులకు తాను బోధించే అంశంపై, విషయంపై పూర్తి జ్ఞానం కలిగివుండడం తప్పనిసరి. బోధనాంశాన్ని నిర్దేశించుకున్న తర్వాత బోధించాల్సిన విషయాన్ని ఒక క్రమరీతిలో అమర్చుకోవడం, బోధన అంటే ఉపన్యాస ధోరణి కాకుండా ఒక సౌకర్యకర్తగా తరగతి నిర్వహణకు తగిన సంసిద్ధత కలిగి ఉండడం, అభ్యసన–కేంద్రీకృత పద్ధతులైన ఆవిష్కరణ, ప్రయోగాలు, ప్రాజెక్టులు, శోధించడం వంటి జ్ఞాన నిర్మాణానికి దోహదపడే పద్ధతుల ద్వారా తరగతి బోధన ఉండడం మరియు విద్యార్థులు పాఠ్యంశం బోధించిన తర్వాత విద్యార్థులను పరిశీలించడం తప్పనిసరి. ఎవరైనా విద్యార్థి బోధించిన అంశంపై అవగాహన సరిగా అందకపోయినట్లైతే వారికి తిరిగి పూర్తి అవగాహన కల్గించడం ప్రధాన బాధ్యతగా గుర్తించాలి.

3. **బోధనాభ్యసన ప్రక్రియ-ప్రణాళిక-అమలు-వాటి ప్రమాణాలు**:

బోధనాభ్యాసన ప్రణాళిక అమలులో ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు తప్పక ప్రమాణాలు పాటించాలి. తరగతి వారీ సామర్థ్యాలు, ప్రమాణాలు తరగతి నిర్వహణలో జాగ్రత్తలు పాటించాలి. తరగతి నిర్వహణకు కావలసిన బోధనా సామాగ్రిని సమకూర్చుకోవడం, కృత్యాధార బోధన నిర్వహించడం వంటి వినూత్న ప్రక్రియల ద్వారా తరగతులను నిర్వహించాలి. పాఠ్యంశాలతో బాటు విద్యార్థులకు వివిధ అంశాలపై అవగాహన కల్పించడం ద్వారా ఆసక్తి కర విషయాల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి. ఉపాధ్యాయులు తప్పక బోధనాభ్యాసన అంశాల్లో నిపుణులను సంప్రదించాలి. తద్వారా విద్యార్థులకు వివిధ నూతన విషయాలపై కూడా అవగాహన కల్పించాలి. ఈ ప్రక్రియ వల్ల విద్యార్థుల్లో నూతన విషయాలపై అవగాహన కల్పించడం వలన పిల్లలు నూతన విద్యా అంశాలపై అవగాహన కలిగి అభ్యసనా సామర్థ్యాలలో ముందుంటారు.

4. **స్నేహపూరిత అభ్యసనా వాతావరణాన్ని ఏర్పరచడం–ప్రమాణాలు**:

పాఠశాలల్లో స్నేహపూరిత వాతావరణాన్ని కల్పించడం అనగా , విద్యార్థులు బోధనాభ్యాసన ప్రక్రియలో పాల్గొనేలా చేయడం ఒక ప్రధాన ప్రక్రియ. పాఠ్యంశములపై పిల్లలు పాల్గొని ప్రశ్నించడం, విశ్లేషణ, మరియు వారికి కలిగిన అనుమానాలను నివృత్తి చేసుకోవడం వంటి అంశాల్లో పిల్లల భాగస్వామ్యం తప్పనిసరి. ఇటువంటి ప్రక్రియ కృత్యాధార బోధన ప్రక్రియ ద్వారా సాధ్యమౌతుంది. విద్యార్థుల్లో సవాళ్ళను ఎదుర్కొనేలా/స్వీకరించేలా సంసిద్ధత చేయడం, జీవన నైపుణ్యాలను మెరుగుపరచుకొనేలా బాలలను సిద్ధం చేయడం, పాఠశాల భద్రతా అంశాలపై తగిన ప్రాధాన్యతకనపరచడం అనగా ఇంటి నుండి పాఠశాల మరియు పాఠశాల నుండి ఇంటికి అనే అంశాలపై దృష్టి సారించాలి. అనగా పిల్లల భద్రత, రక్షణ మరియు వారి హక్కుల విషయాలపై అవగాహన కల్గించాలి. బాలల రక్షణ అనగా వివక్ష, ఒత్తిడి, చులకనగా చూడడం వంటి విషయాలపై జాగ్రత్త వహించడం. తద్వారా స్నేహపూరిత వాతావరణంతో పాఠశాల–తరగతి నిర్వహణ జరిగేలా అన్ని భద్రతా నియమాలను పాటించేలా ప్రధానోపాధ్యాయులు చర్యలు తీసుకోవాలి. దీనికి తోడు పిల్లల ప్రగతి గురించి తలిదండ్రులతో మరియు

పాఠశాల యాజమాన్య కమిటీలతో చర్చించడం, చదువులో ఎక్కువ శ్రద్ధ అవసరమైన విద్యార్థులకు ప్రత్యేక తరగతులను నిర్వహించడం వంటి ప్రత్యేక కార్యక్రమాల ద్వారా అభ్యసనా సామర్థ్యాలలో వెనుకబడిన విద్యార్థులను బలపరచడం ఒక ప్రధాన అంశంగా పాఠశాల యాజమాన్యం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు చొరవ తీసుకోవాలి.

**C. వ్యక్తిగత మరియు ప్రవర్తనాపరమైన ప్రమాణాలు**

పాఠశాల నిర్వహణల ప్రధానంగా ప్రధానోపాధ్యాయుల మరియు ఉపాధ్యాయుల వ్యక్తిగత మరియు ప్రవర్తనా నియమావళిపై ఆధారపడి ఉంటుంది. పాఠశాల అభివృద్ధి –ప్రగతి ప్రధానోపాధ్యాయుల నాయకత్వంపై ఆధారపడి ఉంటుంది. వారి నాయకత్వం, అందరితో కలసికట్టుగా కలసి పని చేయడం, అభివృద్ధి ప్రణాళికలు తయారీ మరియు అమలు పాఠశాల నిర్వహణలో ప్రధాన భాగం. అనగా వారు విద్యార్థులతో మెలిగే తీరు తెన్నులు, సమయ పాలన, సమయానుసారం సిలబస్ పూర్తి చేయడం, ప్రభుత్వ నియమ నిబంధనలను తు.చ. తప్పక పాటించడం, విద్యార్థుల మదింపు విశ్లేషణ సకాలంలో చేయడం మరియు తోటి ఉపాధ్యాయ బృందాలతో, తల్లిదండ్రులతో మరియు గ్రామ ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉండడం వంటి ప్రమాణాలు ఉపాధ్యాయుల వృత్తిపరమైన నియమ నిబంధనల పాటించడంలో ప్రస్ఫుటమౌతుంది.

**D. జవాబుదారీతనం-ప్రమాణాలు**

ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తప్పనిసరిగా వారి వృత్తి నిర్వహణలో జవాబుదారీతనం కలిగి ఉండాలి. ఎందుకనగా, పిల్లల ప్రగతి, బాలల హక్కుల పరిరక్షణ, పిల్లలను ఎటువంటి వివక్ష లేకుండా గౌరవ భావంతో చూడడం చాలా ప్రధానం. అంతేకాక పాఠశాలకు వచ్చే విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించడంలో తీసుకోవలసిన అన్ని మెరుగైన వ్యూహాలను రచించడం,వాటిని అమలు చేయడం ఉపాధ్యాయుల ప్రధాన బాధ్యతగా పరిగణించాలి.

ఉపాధ్యాయులు పై ప్రమాణాలను పరిగణలోనికి తీసుకొని తన రంగంలో వృత్తి నైపుణ్యాలను పెంపొందించుకోవడమనేది ప్రధానాంశం. దీనికి పాఠశాల ప్రధానోపాధ్యాయుని పాత్ర చాలా కీలకం. ఉపాధ్యాయ బృందం అందుకు ప్రభుత్వం మరియు వ్యక్తిగతంగా కూడా తగు ప్రయత్నాలు చేయాలి. ఈ ప్రయత్నాలు వివిధ రకాల అవకాశాలను అందిపుచ్చుకొని సఫలీకృతం కావొచ్చు. అనగా శిక్షణలు హాజరు కావడం, వర్కుషాపులలో పాల్గొనడం, చర్చలు-సమావేశాల్లో పాల్గొనడం, తమ విద్యార్హతలను పెంచుకోవడం, అధ్యయనం, విశ్లేషణలను చదవడం, నిరంతర పఠన, క్షేత్ర సందర్శన నిపుణులతో సొంకోచించక సంభాషించడం మరియు కొత్త విషయాలను నేర్చుకోవడం, వ్యాసాలు చదవడం, వ్రాయడం, ప్రయోగాలు, బోధనా ప్రక్రియలను డెమోల ద్వారా పరిశీలించుకోవడం, విద్యార్థులతో చర్చించి వారి నుండి ఫీడ్ బ్యాక్ తీసుకోవడం తద్వారా వృత్తి నైపుణ్యాలను మెరుగైన పద్ధతిలో వినియోగించి సత్ఫలితాలను సాధించడం.

**5. అది ఎలాసాధ్యం? తీసుకోవాల్సిన ముఖ్యమైన చర్యలు (Key measures):**

ఉపాధ్యాయులు తమ వృత్తిపరంగా నైపుణ్యాలను మరియు సామర్థ్యాలను వ్యక్తిగతంగా లేదా తాను బోధించు సబ్జెక్టుపరంగా ప్రగతి సాధించినప్పటికీ తన వృత్తిలో ప్రధానంగా కొన్ని ముఖ్యమైన కీలక విషయాలపై దృష్టి సారించాలి. దీనికి ప్రధానోపాధ్యాయుల సహకారం చాలా కీలకం.

(a) **విమర్శనాత్మకంగా ఆలోచన (క్రిటికల్ థింకింగ్)**: లోతుగా మరియు స్పష్టంగా ఆలోచించడం ద్వారా తన వృత్తిపరమైన ప్రణాళికలకు మార్గదర్శకమౌతుంది.

(b) **పేషన్స్-ఓపికగా ఆలోచించడం**: ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ప్రతి విషయాన్ని-సహనంతో ఆలోచించి సమస్యలను పరిష్కరించుకోవడం–సమస్యల పరిష్కారంలో ఇతరులకు సహకరించడం.

(c) ఉపాధ్యాయులు వ్యక్తిగతంగా ప్రధానోపాధ్యాయుని నాయకత్వంలో మరియు బృందంగా చక్కటి భావ వ్యక్తీకరణ (కమ్యూనికేషన్) అనగా అందరితోనూ సమాన స్థాయిలో మరియు స్థానికులను, తలిదండ్రులను అందరినీ గౌరవించి వ్యవహరించేలా ఒక చక్కటి సంభాషణా చాతుర్యాన్ని అలవరచుకోవాలి. పాఠశాల లేదా ఏదైనా వ్యవస్థ బాగోగులలో భావ వ్యక్తీకరణలో భాగంగా సంభాషణ అనగా మాట్లాడడం, రాయడం వంటి విషయాల్లో చాతుర్యాన్ని అలవరచుకోవాలి. ఈ ప్రక్రియ వలనే వ్యక్తి లేదా సంస్థ/ పాఠశాల అందరితో మంచి సంబంధాలను సంతరించుకోవడానికి దోహదపడుతుంది

(d) **ఆర్గనైజషనల్ స్కిల్**: వ్యవస్థాపరంగా అనగా పాఠశాల యాజమాన్య హోదాలో అందరితోనూ కలసి పని చేయడానికి ఒక ప్రత్యేకమైన నిర్వహణా నైపుణ్యాలు కలిగి ఉండాలి. దీనికి ప్రధానోపాధ్యాయులు తన తోటి ఉపాధ్యాయ బృందంతో కలసి పని చేయడం ద్వారా అలవర్చుకుంటారు.

(e) **నాయకత్వ నైపుణ్యాలు**: ఉపాధ్యాయులు అందరూ నాయకత్వ పటిమను కలిగి ఉండాలి. ప్రధానోపాధ్యాయుడైతే ఇతర తోటి ఉపాధ్యాయులకు ఒక ఆదర్శ నాయకుడుగా మార్గదర్శకం కావాలి. పాఠశాల నిర్వహణలో, యాజమాన్యంలో, వివిధ అంశాలను చక్కపెట్టడంలో ఒక నాయకుడుగా ముందుండి అందర్నీ నడిపించాలి. పాఠశాల యాజమాన్యమే కాకుండా అకడమిక్ నాయకత్వాన్ని కనబరచాలి. విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాలల్లో మరియు పాఠశాల అభివృద్ధిలో ఒక నిజమైన నాయకుడుగా ఒక ఉదాహరణగా తన వృత్తి ధర్మంతో, సమాజంతో మంచి సంబంధాలతో పిల్లలకు ఒక ఆదర్శ ఉపాధ్యాయుడుగా చక్కటిమార్గనిర్దేశంలో ముందుండాలి.

(f) **టైమ్ మానేజ్మెంట్ నైపుణ్యాలు**: సమయ పాలనలో ఉపాధ్యాయులు ఎప్పటికీ చాలా మందికి ఓ ఆదర్శం. దీనికి ప్రధానోపాధ్యాయులు ఒక ఆదర్శంగా నిలబడాలి అనగా సమయానికి పాఠశాలకు రావడం, పాఠ్యప్రణాళికల అమలు, నిర్వహణ మరియు సమయానికి పిల్లల్ల పరీక్షల మదింపుతో బాటు పాఠశాల యాజమాన్య కమిటీల సమావేశ నిర్వహణ లేదా అభివృద్ధి ప్రణాళికల తయారీ వంటివి ఆదరా బాదరాగా కాకుండా సమయానికి పూర్తి చేయడం, ప్రభుత్వ ఉత్తర్వులు తు.చ తప్పక పాటించడం కూడా ఒక ప్రధాన నియమమని చెప్పవచ్చు.

(g) **వివాదాల పరిష్కారం**: పాఠశాల నిర్వహణలో ఎటువంటి వివాదాలు, స్పర్థలు రాకుండా చూసుకోవాలి. ఒకవేళ వివాదాలు వచ్చినా ప్రశాంత వాతావరణంలో పరిష్కరించుకోవడం మరియు మిత్ర ఉపాధ్యాయ బృందంతో చర్చించడం, ఒకవేళ కమ్యూనిటీతో ఏదైనా సమస్య ఉత్పన్నమైతే సామరస్యంగా మరియు నిష్పక్షపాతంగా సమస్యలు పరిష్కారమయ్యేలా వ్యూహాలు ఉండాలి. ఎటువంటి వివక్ష, భేద భావం లేకుండా ప్రజాస్వామ్య ధోరణిలో వివాదాలు పరిష్కారం చేసుకోవడం ఒక ఉత్తమ మార్గం. పాఠశాల యాజమాన్యాన్ని తగురీతిన చైతన్యపరచాలి. పాఠశాల అభివృద్ధిలో అందరూ పాలు పంచుకునేలా కృషి చేయాలి.

(h) **సాంకేతిక నైపుణ్యం:** ప్రస్తుతం జీవితం, పాఠశాల, ప్రగతి అంతా సాంకేతికతపైనే ఆధారపడి వుంది. మొబైల్ ఫోన్ మొదలుకొని కంప్యూటర్ వాడకం వరకు సామాన్యమై పోయింది. అయితే ఉపాధ్యాయులు తనకున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని పాఠశాల ప్రగతికి–విద్యార్థులు విద్యాసామర్థ్యాలు పెరగడానికి కృషి చేయాలి. సాంప్రదాయ విద్యా బోధనతో బాటు సాంకేతికను జోడిస్తే పిల్లలు అనుకున్న దానికన్నా ఎక్కువ ప్రగతి సాధించడానికి ఎంతో అవకాశం ఉంటుంది. అందుకు ఉపాధ్యాయులు తన వంతు ప్రయత్నాలు ముమ్మరం చేయాలి.

(i) **ఉపాధ్యాయులు తమతో పాటు అందరు బృందంగా పనిచేయడం** (Capacity for teamwork): అన్నిటి కన్నా చాలా ప్రధానమైన అంశం ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయుల నాయకత్వంలో ఒక జట్టుగా కలసి పని చేయడమనేది చాలా ప్రధానమైనది. ఎందుకనగా తన తోటి ఉపాధ్యాయులు విద్యార్థుల విద్యావిషయంలో ఒకరికొకరు కలసి చర్చించి మంచి మెరుగైన వ్యూహాలను రచించి కలసి పనిచేస్తే అది నిజమైన సమ్మిళిత విద్య. అనగా మంచి ఫలితాలు సాధించడానికి టీంపని ముఖ్యం. దానితోబాటు ప్రధానోపాధ్యాయులు తోటి ఉపాధ్యాయుల వృత్తి నైపుణ్యాలను పెంపొందించడానికి తప్పక ప్రణాళిక –కృషి చెయ్యాలి. అపుడే జట్టు కలసి ఒకే లక్ష్యంతో పని చేయడానికి వీలుంటుంది. దీనికి నాయకత్వం ఎంతో అవసరం. అందుకుప్రధానోపాధ్యాయులు –ఉపాధ్యాయులు తమ నాయకత్వ పటిమను బలపరచుకోవాలి.

**(j) సాధికారత (empowerment):** ఉపాధ్యాయులు ప్రధానముగా ప్రధానోపాధ్యాయులు తన బృంద సభ్యులను సాధికారత కలిగించాలి. అనగా అధికారాన్ని, నాయకత్వాన్ని అందరూ సమంగా పంచుకునేలా వెసులుబాటు, అవకాశం ఉండాలి. ఏకస్వామ్య ధోరణి వలన భాగస్వామ్యం ఉండదు సరికదా వివాదాలు ఏర్పడతాయి. అందుకు ప్రధానోపాధ్యాయులు తప్పక వికేంద్రీకరణ దిశగా నాయకత్వాన్ని –అధికారాన్ని పంచాలి. తద్వారా అందరు ఒక స్వయంప్రతిపత్తి ఏర్పడి పాఠశాల అభివృద్ధికి ఒకేతాటిపై నడవడానికి అవకాశం ఎంతగానో ఉంటుంది.

## 6. పాఠశాల అభివృద్ధి – ఉపాధ్యాయుల పరస్పర సహకార అవసరం

పాఠశాల ప్రగతి, పిల్లల అభ్యసనా సామర్థ్యాలు ప్రధానంగా పాఠశాల ఉపాధ్యాయుల సమిష్టి కృషిపై ఆధారపడి ఉంటుంది. ఎందుకనగా విద్యార్థుల నేపథ్యం, వారి తరగతి వారీ సామర్థ్యాలు తప్పనిసరిగా ఉపాధ్యాయులు ఎప్పటికప్పుడు సమీక్షించడం ద్వారా తగిన వ్యూహాలను రచించుకోవాలి. దీనికి ప్రతి ఉపాధ్యాయుడు ఒకరికొకరు తమకున్న ఆలోచనలను, బోధనా వ్యూహాలను సమీకరించి సరైన బోధనా సామాగ్రిని సమకూర్చుకొని అభ్యసనలో వెనుకంజలో వున్న విద్యార్థుల ప్రగతిని పెంపొందించడానికి తప్పక ప్రణాళికలను రూపొందించాలి. ఈ ప్రక్రియ ప్రధానోపాధ్యాయునిపై మరియు వారు తీసుకొనే చొరవపై ఆధారపడిఉంటుంది.దీనికి ప్రధానోపాధ్యాయులు అకడమిక్–విద్యాపరమైన విషయాల్లో నాయకుడుగా నిలబడాలి. తోటి ఉపాధ్యాయుల ప్రోత్సహించాలి. వారి వృత్తి నిర్వహణలో నైపుణ్యాలను పెంపొందించుకొనేలా ప్రయత్నించాలి

ప్రధానోపాధ్యాయుడు ఉపాధ్యాయులందరినీ చర్చల ద్వారా పిలల్ల ప్రగతి – సామర్థ్యాల విషయాలపై ఒక సమాన అవగహన వచ్చేలా నాయకత్వం వహించాలి. అంతేకాక ఉపాధ్యాయులు అందరూ కలసికట్టుగా అనగా ఒక జట్టుగా కృషి చేయడానికి ప్రధానోపాధ్యాయులు అనగా ఒక నాయకుడిగా తోటి ఉపాధ్యాయుల శక్తి సామర్థ్యాలు, బోధనాంశాలపై వారికున్న నైపుణ్యాలు ముందుగా గ్రహించి వాటిని వెలికి తీయడానికి తద్వారా మెరుగైన ఫలితాలు సాధించడానికి వ్యూహాలు రచించాలి. దాని కోసం ఈక్రింద వివరించిన విషయాలపై తప్పక దృష్టిసా రించాలి.

### 6.1 ఉపాధ్యాయుల్లో మానసిక స్థైర్యాన్ని నింపడం (Emotional support for teachers)

ప్రధానోపాధ్యాయులు తోటి ఉపాధ్యాయుల్లో మానసిక ధైర్యాన్ని మరియు వారి వృత్తి నైపుణ్యాలను మెరుగుపరచుకొనేలా ప్రోత్సహించాలి మరియు వారికి ఎదురయ్యే సమస్యలు అనగా ఉపాధ్యాయులు తమ వ్యక్తిగత జీవితం–పాఠశాల బాధ్యత, తరగతిగదిలో వివిధ స్థాయి విద్యార్థులు, బహుళ తరగతి, బహుళ భాషా తరగతులు, విద్యార్థుల అభ్యాసనా సామర్థ్యాల్లో వ్యత్యాసాలు వంటి విషయాలను సులభంగా ఉపాధ్యాయులు ఎదుర్కొనేలా తదనుగుణమైన వ్యూహాలను రచించుకోవడానికి ఉపాధ్యాయులు ఒకరికొకరు సహకరించుకుంటూ ముందుకు సాగాలి. ఈ ప్రక్రియ జరగాలి అంటే ప్రధానోపాధ్యాయుల పాత్ర చాలా కీలకం. అందుకు ఉపాధ్యాయుల మధ్య నిరంతర చర్చలు-సలహాలను/ అనుభవాలను పంచుకోవడం తప్పనిసరి. దీనికి తోడు ఉపాధ్యాయులకు మానసిక స్థైర్యాన్ని, ఆనందకరమైన వాతావరణం కల్పించబడాలి. దీని వలన ఉపాధ్యాయుల సమిష్టి కృషి వలన విద్యార్థుల విద్యా సామర్థ్యాలపై తప్పక మంచి ఫలితాలను అందిస్తుంది. ఎప్పుడైతే ఉపాధ్యాయులు ఒకరికొకరు సంఘీభావం –సహకరించుకుంటూ పాఠశాల నిర్వహణ జరుగుతుందో విద్యార్థుల్లో కూడా తప్పక స్నేహపరమైన వాతావరణం సమకూరుతుంది. అభ్యసనలో నాణ్యత ఉంటుంది.

**6.2 బోధనాంశాలలో సాంకేతికతను వినియోగించడం** (Utilising technology)

పాఠశాల యాజమాన్యం తప్పక బోధనా విధానంలో సాంకేతికతను జోడించాలి. ఎందుకనగా సాంకేతికత అనేది బోధనలో ప్రధాన పాత్ర వహిస్తోంది.ఈ విషయంలో చాలా పరిష్టమైన అనుభవాన్ని కరోనా సమయంలో ఆన్లైన్ విద్య ద్వారా పిల్లల కుసుమారు 18 నెలల పాటు విద్యా బోధన జరిగింది. కానీ, ప్రత్యక్ష బోధనా విధానంతో కూడా సాంకేతికను జోడించాలి. ఉదాహరణకు స్టెమ్ లాబొరేటరీ, అటల్ టింకరింగ్ ల్యాబ్ వంటి సాంకేతికత ద్వారా బాలలకు అనుభవాత్మక విద్యను అందించడం అనివార్యమని గ్రహించాలి. అంతేకాక వివిధ నూతన విషయాల అవగాహనకు ఇంటర్నెట్ ద్వారా దొరికే విజ్ఞాన అంశాలను సేకరించి పిల్లలకు అందించడం, డిజిటల్ కంటెంటును సమకూర్చుకోవడం, వర్కుషీట్లు సమకూర్చడం, ఉపాధ్యాయులు ఒకరికొకరు సహకరించుకుంటూ తరగతి నిర్వహణను జరపడం ఎంతో ఉపకరం. దీనికి ప్రధానోపాధ్యాయులు తరచూ ఉపాధ్యాయుల సమావేశాలు ఏర్పాటు చేయడం, చర్చించడం తద్వారా వారిలో కలిసికట్టుగా పనిచేసే వాతావరణాన్ని ఏర్పరచడం వలన విద్యార్థుల అభ్యసనా ప్రక్రియలో వినూత్న విధానాలను ఆవిష్కరించడానికి ఎంతో వెసులుబాటు ఉంటుంది. సాంకేతికతను తరగతి నిర్వహణకు జోడించడం అనేది విద్యార్థుల్లో విషయ అవగాహన, ప్రశ్నించే శక్తి, ప్రత్యక్ష అనుభవం మరియు విశ్లేషణ వంటి అంశాలను బోధనా ప్రక్రియలో ప్రస్ఫుటమౌతుంది.

**6.3 ప్రధానోపాధ్యాయుల, ఉపాధ్యాయుల నైపుణ్యం మరియు వారికి ఆ శక్తి వున్న అంశాలను బట్టి తరగతుల కేటాయింపు** (Delegate tasks based on the teacher strengths)

ప్రధానోపాధ్యాయులు వారి పాఠశాలలో వున్న ఉపాధ్యాయుల శక్తి-సామర్ధ్యాలను అంచనా వేసి వారికి తదనుగుణమైన తరగతులను వారికి కేటాయించాలి. ఎందుకనగా ఉపాధ్యాయుడు తనకు నచ్చిన మరియు పూర్తి పట్టువున్న సబ్జెక్టును బోధించడం ఎంతో ఉత్సాహభరితం మరియు వారు ఆ సబ్జెక్టు పట్ల మరింత ప్రయోగాత్మక విధానంలో విద్యాబోధన జరిపే అవకాశం ఉంటుంది. ఉపాధ్యాయులు జట్టుగా పనిచేసేలా, వారి సబ్జెక్టు, తరగతి నిర్వహణపై నిబద్ధత కలిగి ఉండడం, వారికి వారి పట్ల ఒక నమ్మకం కలగడం తద్వారా వారి నైపుణ్యం, అనుభవాన్ని పూర్తిగా తరగతి నిర్వహణవైపు మళ్లించడం అనేది ప్రధానోపాధ్యాయుల ప్రధాన కర్తవ్యం. అందుకు తగిన అవగాహన, చర్చలు, సలహాలు తోటి ఉపాధ్యాయులతో సంప్రదించడం తప్పనిసరి. దీని ద్వారా పాఠశాల ఉపాధ్యాయుల్లో సత్సంబంధాలు ఏర్పడి ఒక నిర్మాణాత్మక తరగతి నిర్వహణ జరుగుతుంది. ఈ విధానం వలన విద్యార్థుల ప్రతిభ మరింత పెరుగుతుంది.


## 7. ప్రధానోపాధ్యాయుల ఉపాధ్యాయుల వృత్తి నైపుణ్యాలు–ప్రమాణాలు (Teacher Professional Standards)

ఉపాధ్యాయుల వృత్తి నైపుణ్యాల సంబంధించి నిర్దిష్టమైన ప్రమాణాలను నేషనల్ కౌన్సిల్ ఫర్ టీచర్ ఎడ్యుకేషన్ నిర్దేశించింది. మరియు నూతన విద్యావిధానం 2020 ప్రకారం వీటికి సంబంధించి నేషనల్ ప్రొఫెషనల్ స్టాండర్డ్స్ (NPST) కొన్ని ప్రమాణాలను ఏర్పరచి నవంబర్ 2021లో అందరికీ తమ తమ సూచనల కోసం వెబ్సైట్లో ఉంచారు. ఈ ప్రమాణాలను కొన్ని ప్రాధమిక సూత్రాలను దృష్టిలో ఉంచుకొని రూపొందించారు. ఈ నియమాలకు త్వరలో ఆమోదముద్ర వేస్తారు. ఉపాధ్యాయుల వృత్తి నైపుణ్యాలను మెరుగుపరుచుకోవడానికి ప్రధానోపాధ్యాయుల ప్రోత్సహం –వారి సహకారం చాలా కీలకమైనది.




ఈ ప్రతిలో ప్రధానోపాధ్యాయుల, ఉపాధ్యాయుల వృత్తి నైపుణ్య ప్రమాణాలను ఈవిధంగా నిర్వచించారు. ముఖ్యంగా వృత్తి నిర్వహణలో విలువలు, నాణ్యమైన విద్యనందించడానికి కొన్ని ప్రాధమిక నిర్దేశకాలు, వీటిపై ఉపాధ్యాయులకు ఉన్న అవగాహన మరియు వాటిపై ఉపాధ్యాయులకు ఉండవలసిన నమ్మకం ప్రధానమని నిర్వచించారు. దానితోబాటు నూతన విద్యా విధానాన్ని దృష్టిలో ఉంచుకొని కొన్ని ప్రధాన సూత్రాలను తెలియపరిచారు. పిల్లల్లో దాగివున్న ప్రత్యేకమైన శక్తి సామర్థ్యాలను/ బలాలను గుర్తించడం, ఉపాధ్యాయులు తరగతి నిర్వహణకు – విద్యార్థులు అభ్యసనకు మూలాధారమని గుర్తించడం, కరికులంలో స్థానికతను అనుసంధానం చేయడం, పిల్లల నేపధ్యాలను అర్ధం చేసుకోవడం, తగిన బోధనా విధానాల రూపకల్పన, సమ్మిళిత విద్యా సూత్రాలను పాటించడం అనగా కుల, మత, భాష, వర్గ, లింగ, ఆర్ధిక స్థితిగతుల వంటి వివక్ష లేకుండా అందరికి సమాన విద్యను అందరి విద్యార్థులకు అందించడం అనే ప్రధాన సూత్రాన్ని బలంగా పొందుపరిచారు.

సమాజ భాగస్వామ్యం, సాంకేతికను బోధనకు జోడించడం, కనీసం మూడవ తరగతి శ్రేణి వరకు ప్రతి విద్యార్థి ఫౌండషల్ లిటరసీ మరియు న్యూమరసీ (మౌళిక భాష మరియు గణిత సామర్థ్యాలను సాధించడం)యనేది ప్రధాన లక్ష్యమని నిర్దేశించారు. సామజిక శాస్త్రాలు, సైన్స్, కళలు, అదనపు కరికులర్ మరియు వృత్తి నైపుణ్యాలను నేర్చుకోవడం అంశాలు వేరు వేరు కాదని ఒకదానికొకటి పరస్పర సంబంధం ఉంటుందని తెలిపారు. విలువలు, మానవ సంబంధాలు మరియు రాజ్యాంగ నియమ నిబంధనలు, బహుళ భాషలను ప్రోత్సహించడం, భాష యొక్క ప్రాధాన్యతలను గుర్తించడం తద్వారా అభ్యసనను ప్రోత్సహించడం, జీవన నైపుణ్యాల వృద్ధి అనగా కమ్యూనికేషన్, పరస్పర సహకార ధోరణి, బృందాలుగా పని చేయడం మరియు స్థితిస్థాపకత/సన్నద్ధం మరియు ప్రతి సబ్జెక్టు పరంగానే కాకుండా ఉపాధ్యాయులు అత్యంత విషయ పరిజ్ఞానం తప్పనిసరిగా ప్రాథమిక సూత్రాలలో పొందుపరిచారు.




## 8. ఉపాధ్యాయుల వృత్తి నైపుణ్యాలను పటిష్ఠపరచడంలో ప్రధానోపాధ్యాయుల పాత్ర

ఉపాధ్యాయుల ప్రధానోపాధ్యాయుల వృత్తి నైపుణ్యాలు మరియు ప్రమాణాలను పూర్తి స్థాయిలో సాధించడానికి పాఠశాల ప్రధానోపాధ్యాయుల పాత్ర చాలా కీలకమైనది. ఉపాధ్యాయులను పర్యవేక్షించడం, వారికి వారి వృత్తి నిర్వహణలో తగిన శిక్షణ-మద్దతు అందించడం, పిల్లల ప్రతిభా సామర్థ్యాల పరిశీలన, ఉపాధ్యాయుల్లో సత్సంబంధాలను పెంపొందించడం, పాఠశాల-సమాజంతో దగ్గర సంబంధాలను ఏర్పరచడం, పాఠశాల అభివృద్ధి ప్రణాళికలను పొందుపరచడం వంటి విధి నిర్వహణలతో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ వృత్తి నైపుణ్యాల ప్రమాణాలను బలపరచడం ప్రధాన బాధ్యతగా గుర్తించాలి.

## ముగింపు

ప్రధానోపాధ్యాయుల మరియు ఉపాధ్యాయుల వృత్తి నైపుణ్యాల మరియు ప్రొఫెషనల్ డెవల్పమెంట్ విషయంలో వ్యక్తిగతంగా మరియు తన రంగంలో తమకు తాము వృత్తి నైపుణ్యాలను మెరుగుపరచుకోవడంలో తప్పక వ్యక్తిగత ప్రణాళిక ఉండాలి. ప్రధానోపాధ్యాయుడైతే తోటి ఉపాధ్యాయులకు పాఠశాల అన్ని విషయాల్లో మెరుగు పరుచుకోవడానికి ఎటువంటి నైపుణ్యాలు అందించాలని తప్పక యోచన చేయాలి. స్కూల్ కాంప్లెక్సు ద్వారా, డైట్ ద్వారా లేదా సమగ్ర శిక్ష ద్వారా మరే ఇతర మార్గాల ద్వారా తమ ఉపాధ్యాయుల వృత్తి నైపుణ్యాలను పెంచుకోవడానికి ఒక ప్రధాన భూమికగా గుర్తించి ప్రయత్నించాలి. వృత్తి నైపుణ్యాలు బాగుంటేనే విద్యార్థుల భవిష్యత్తు, వారి విద్యా సామర్థ్యాలు ఆధారపడి ఉంటాయి. ఈ దిశగా అందరు తప్పక కృషి చేయాలి.

## మదింపు

1. ఉపాధ్యాయులకు ప్రొఫెషనల్ –వృత్తి నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి మూడు సులభమైన మార్గాలను తెలపండి.
2. ఉపాధ్యాయులకు నిర్దేశించిన మూడు వృత్తికి సంబంధించిన ప్రమాణాలను తెలపండి.
3. బోధనాభ్యసన ప్రక్రియ – ప్రణాళిక – అమలు – వాటి ప్రమాణాల గురించి వివరించండి.

## రిఫరెన్సులు


1. Teacher training module on school standards, inclusion and school leadership
2. NCSL School Leadership Framework
3. Bright Network
4. Mera events
5. World of better living
6. Save the Children experience
7. Five principles of effective PD
8. NEP 2020
9. National Teacher Professional Development Draft-2020